మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 16.11.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4

సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 161 || వెల (Price) రూ.6.50


శనివారం, సూర్యోదయం: 6-22, సూర్యాస్తమయం: 5-40. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి రాత్రి 11-50 వరకు. నక్షత్రం: కృత్తిక రాత్రి 7-28 వరకు. వర్జ్యం: ఉదయం 8-42 నుంచి ఉదయం 10-08 వరకు. రాహుకాలం: ఉదయం 9-11 నుంచి ఉదయం 10-36 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-22 నుంచి ఉదయం 7-52 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-18 నుంచి సాయంత్రం 6-44 వరకు. వృశ్చిక సంక్రమణం ఉదయం 7-31 గంటలకు.



తిలక్ పటాకా
శాంసన్ తడాఖా
వాండర్సర్‌లో శతక గర్జన
నాలుగో టీ20లో భారత్ ఘన విజయం
> 12



లగచర్ల ఘటనలో అరెస్టయి కంది జైల్లో ఉన్న రైతులను శుక్రవారం పరామర్శించిన అనంతరం నేతలతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## రేవంత్.. దమ్ముంటే

మా మీద కోపంతో రైతులను కష్టపెట్టొద్దు

లగచర్ల బాధితుల కన్నీటిలో కొట్టుకుపోతవ్

కాంగ్రెస్ సర్కారుపై తెలంగాణ మర్లవడతది

# మాతో కొట్లాడు!

రేవంత్‌రెడ్డీ.. నువ్వు చక్రవర్తివో, రాజువో కాదు. నీలాంటి వారు చాలామంది వచ్చారు.. భవిష్యత్తులో వస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సన్నకారు రైతుల భూములు గుంజుకుని ఏమైనా చేస్తానంటే తెలంగాణ సమాజం మొత్తం తిరుగుబాటు చేస్తుంది. ఫార్మా విలేజ్ కోసం రైతులను ఒప్పించడంలో విఫలమైన రేవంత్ సర్కార్ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నది.

జైలులో నేను కలిసిన వారిలో రాఘవేంద్రయాదవ్ అనే ప్రభుత్వ ఉద్యోగి కూడా ఉన్నాడు. కులగణన చేసి ఇంటికి వచ్చిన ఆయనను కూడా అరెస్ట్ చేసి కేసు పెట్టి జైలులో వేసింన్రు. వనపర్తిలో ఐటీఐ చదువుతూ ఇంటికొచ్చిన విద్యార్థిని కూడా పోలీసులు వదల్లేదు. కేసు పెట్టి అరెస్ట్ చేశారు.

-కేటీఆర్

నువ్వేమీ చక్రవర్తివి కాదు.. ఉండేది ఐదేండ్లే!

అధికారంలోకి వచ్చాక నిన్ను వదిలిపెట్టబోం

లగచర్ల ఘటనలో బీఆర్ఎస్ వారిపైనే కేసులు

వారిపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించి హింస పెట్టారు

జైలులో ఉన్నోళ్లు కనీసం నడవలేకపోతున్నారు

లగచర్ల బాధితులకు కేసీఆర్, బీఆర్ఎస్ అండ

రైతులకు బెయిల్ వచ్చేవరకు పోరాడుతాం

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

కంది జైలులో లగచర్ల రైతులకు పరామర్శ

సంగారెడ్డి, నవంబర్ 15(నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దమ్ముంటే తమతో తలపడాలని, తమ మీద కోపంతో పేదలను కష్టపెట్టవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హితవు పలికారు. లగచర్ల రైతులు, పేదల ఉసురు తగిలి వారి కన్నీళ్ల సుడిగుండలో రేవంత్ సర్కార్ కొట్టుకుపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. రేవంత్ సర్కారు ఉండేది ఐదేండ్లు మాత్రమేనని, ఢిల్లీకి కోపం వస్తే రేపో, ఎల్లుండో అది కూడా పోతుందని ఎద్దేవా చేశారు. రైతులు, బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న రేవంత్‌రెడ్డిని ఏమి చేయాలో తమకు తెలుసని, తాము వచ్చాక వదిలిపెట్టబోమని హెచ్చరించారు. లగచర్ల ఘటనలో అరెస్టయి జైలులో ఉన్న రైతుల వెంట కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. 21 మంది తరఫున > 2వ పేజీలో

## కేటీఆర్ అరెస్టుకు కాంగ్రెస్ కుట్ర చేయట్లే

ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు > 10

## కేటీఆర్ నిర్బంధానికి కుట్ర!

> 2

కనీసం ఆరు నెలలైనా ప్రజలకు దూరంచేసే వ్యూహం

లేని తప్పిదాలను వెతుకుతూ కేటీఆర్‌పై ఆరోపణలు

పథకంలో భాగమే కాంగ్రెస్ నేతలు, మంత్రుల వ్యాఖ్యలు

రేవంత్‌కు వంత పాడుతున్న బీజేపీ కేంద్ర మంత్రి, ఎంపీ

## రైతులది ధర్మాగ్రహం

అన్యాయం జరిగిందనేదే లగచర్ల బాధ

ఆ బాధతోనే అధికారులపై తిరుగుబాటు

సమస్య గుర్తించకుండా అక్రమ కేసులా?

రైతులను అణగదొక్కాలని చూడొద్దు

పీవోడబ్ల్యూ రాష్ట్ర నేత సంధ్య



హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తేతెలంగాణ): వికారాబాద్ జిల్లాలోని లగచర్ల రైతులది ధర్మాగ్రహంతో కూడిన తిరుగుబాటు అని పీవోడబ్ల్యూ రాష్ట్ర నేత సంధ్య ఒక ప్రకటనలో తెలిపారు. అసలు సమస్యను గుర్తించి, దానిని పరిష్కరించకుండా దాడి చేశారనే కోణంలోనే రైతులపై కేసులు పెట్టడం సరికాదని పేర్కొన్నారు. ఈ ఘటన అవాంఛనీయమైనదని, బాధాకరమైనదని తెలిపారు. రైతుల ఆగ్రహాన్ని చల్లార్చాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉన్నదని సూచించారు. రైతుల ఆగ్రహాన్ని చల్లార్చకుండా వారిని కేసుల ద్వారా అణగదొక్కాలని అనుకోవడం సరికాదని హితవు పలికారు. రైతులు తమ భూములను కోల్పోతున్నామనే > 4వ పేజీలో

## లగచర్లపై సర్కారుది రాజకీయం

ఘటనను బీఆర్ఎస్‌కు ముడిపెట్టడమేంటి?

ఇది రైతులకు, ప్రభుత్వానికి మధ్య సమస్య

పోలీసుల వ్యవహారం తీవ్ర అభ్యంతరకరం

కేవలం బీఆర్ఎస్ వారిపైనే కేసులు పెడ్తరా?

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం > 4

## గిరిజనులపై దాడి అమానుషం

కడుపు రగిలి లగచర్లలో తిరుగుబాటు

రైతులను తక్షణమే విడుదల చేయాలి

గిరిజన సంఘాల డిమాండ్ > 4



## లగచర్ల జ్యోతి.. మరో సినతల్లి

*'జై భీమ్' సినిమాలో సినతల్లి గుర్తుందా? అమాయకుడైన భర్తను దొంగగా చిత్రీకరించి, అక్రమ కేసులు పెట్టి, ఠాణాలో వేసి చితకబాదుతుంటే.. న్యాయం కోసం నిండు గర్భిణి చేసిన పోరాటం మరిచిపోలేం కదా! తన భర్తను పోలీసులు అరెస్టు చేయడంపై లగచర్ల గిరిజన బిడ్డ, నిండు గర్భిణి పాత్లావత్ జ్యోతి ఇప్పుడు అలాంటి పోరాటమే చేస్తున్నది!*

*భూముల కోసం ప్రభుత్వ పెద్దల వేధింపులు! ఇవ్వబోమని తిరగబడితే పోలీసు కేసులు! అర్ధరాత్రి లైట్లు తీసేసి మరీ ఇండ్లపై దాడులు! చూలాలని కూడా చూడకుండా కర్కశంగా వ్యవహరించిన ఖాకీలు! బాధితులు అధికారులను ప్రశ్నించడమే నేరమైంది కానీ.. ఈ దౌర్జన్యాలు తప్పులు కూడా కావట! ఇలాంటి సర్కారు ప్రాయోజిత దాష్టీకాల మధ్య నిబ్బరంగా నిలబడింది జ్యోతి. భర్త ప్రవీణ్‌ను పట్టుకెళ్లినా తెగువగా కొట్లాడుతున్నది. ముసలి అవ్వల్ని, గిరిజన తల్లుల్ని చెయ్యిపట్టుకుని పట్నంలో మీడియా ముందుకొచ్చింది. లగచర్ల గుండెకోతను వెల్లడించింది. 11 నెలలుగా తాము చేస్తున్న ఆందోళనను వివరించింది. తమ ఊరికి, తమవారికి న్యాయం జరిగేవరకు ఢిల్లీ దాకైనా వెళ్తానంటున్నది. పోలీసులు ఎత్తుకెళ్లిన తమవారి కోసం తల్లడిల్లుతున్న గూడెం గుండెకూ, గిరిజన తల్లులకు జ్యోతి భరోసా ఇస్తున్నది.*

*'సర్కారైతే ఏంది? పేదల్ని బొందపెట్టేది ప్రభుత్వమైతే ఏంది? మా భూమిని గుంజుకుంటమంటే ఎట్లిస్తం? ఎట్ల ఊకుంటం? ఈ భూమినే మేమంతా నమ్ముకున్నది! మా బతుకుదెరువు ఇదే! రేపు నాకు పుట్టబోయే బిడ్డకూ ఈ భూమే కదా ఆధారం?' ఇది పేగుబంధం.. ఇది నేలబంధం!'*

*ఆమె ఒక్కో మాట.. ఒక చెర్నాకోలా! ఒక్కో ప్రశ్న.. ఓ కొడవలి! గుర్తుంచుకోండి.. ఆమె పేరు పాత్లావత్ జ్యోతి!*

...జిందగీలో



సిద్దిపేట జిల్లా చౌటపల్లిలో సమావేశమైన సర్వే నంబర్ 312 బాధిత రైతులు

## సర్కారుకు భూములివ్వం

చౌటపల్లిలో భూబాధిత రైతుల తీర్మానం!

అక్కన్నపేట, నవంబర్ 15: ప్రభుత్వం చెప్తున్న ఇండస్ట్రియల్ పార్కుకు భూములిచ్చే సమస్యే లేదని సిద్దిపేట జిల్లా చౌటపల్లికి చెందిన సర్వే నంబర్ 312 బాధిత రైతులు మరోమారు తేల్చిచెప్పారు. గురువారం చౌటపల్లి స్టేజీ వద్ద ధర్నా చేసిన రైతులు శుక్రవారం అక్కన్నపేట మండలంలోని జనగామ, చౌటపల్లి, తోటపల్లి గ్రామాల్లోని రైతులు, గ్రామస్థులు చౌటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశమయ్యారు. విషయం తెలుసుకొని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, అక్కన్నపేట ఎస్సై విజయభాస్కర్ హుటాహుటిన పోలీస్ సిబ్బందితో అక్కడికి > 3వ పేజీలో

## కాస్తులో ఉన్నా.. కాంగ్రెసోళ్లు కబ్జా చేసింన్రు



పెద్దల అండతో భూమిలో కడీలు పాతిండ్రు

అధికారుల వత్తాసు కూడా ఆ నాయకులకే

1977 నుంచి సాగు చేసుకుంటున్నం

ఉన్న ఈ భూమినీ లాక్కుంటే చావే దిక్కు

పాలమూరు జిల్లా చౌదూర్ రైతులు కన్నీరు

కాంగ్రెస్ నాయకుల ఆగడాలపై ఆవేదన

నవాబ్‌పేట, నవంబర్ 15(నమస్తే తెలంగాణ): వారు దశాబ్దాల క్రితమే ఆ భూమిని కొన్నారు. పట్టాలు పొంది కాస్తులో ఉన్నారు. ఇప్పుడా పొలాలపై కొందరి కండ్లు పడ్డాయి. అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ కొందరు అధికార పార్టీ నాయకులు, అధికారులు ఒత్తిడి చేస్తుండడంతో దిక్కుతోచని స్థితిలో తమకు ఆత్మహత్యలే శరణ్యమని మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం చౌదూరుకు చెందిన రైతులు బిజ్జలి చంద్రయ్య, శివయ్య, కృష్ణయ్య, బాలరాజు కన్నీటి పర్యంతమవుతున్నారు. వారి కథనం ప్రకారం.. గ్రామానికి > 4వ పేజీలో



## 12 ఏండ్ల చిన్నారికి గుండెపోటు

ఇంట్లో ఆడుకుంటూ కుప్పకూలిన ఏడో తరగతి విద్యార్థిని > 11

## జనవరిలో అమెరికాకు సీఎం రేవంత్‌రెడ్డి!


ఐదు నెలల్లో రెండోసారి యూఎస్ పర్యటన

ఇప్పటికే ఐదు దేశాల్లో పర్యటించిన సీఎం

డిసెంబర్ చివర్లో అసెంబ్లీ సమావేశాలకు ప్లాన్ > 10





కార్తీక పౌర్ణమి వేళ కోటి కాంతుల కోవెల

ఆకాశాన మిలమిలలాడే చుక్కలన్నీ కోనేట్లో మణిదీపాలుగా వెలుగొందాయా.. అన్నట్లుగా కార్తీక పౌర్ణమి సందర్భంగా జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలోని బ్రహ్మపుష్కరిణి(కోనేరు) శుక్రవారం సాయంత్రం దీపాలంకరణతో దేదీప్యమానంగా వెలుగొందింది.

# సర్కారు కొలువులాట!



మంచిర్యాల కలెక్టర్‌ను కలిసి తమకు అన్యాయం జరిగిందని ఫిర్యాదు చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులు

- అధికారుల పొరపాటు.. అభ్యర్థికి భంగపాటు
- మంచిర్యాలలో అర్హతల విషయంపై అభ్యంతరాలు
- స్పోర్ట్స్ కోటా సర్టిఫికెట్లపై అనుమానాలు
- హైదరాబాద్‌లో నిలిచిన 32 మంది నియామకాలు

ముందు ఒక అభ్యర్థికి ఉద్యోగం.. తర్వాత మరొకరికి

రోజుకోచోట వెలుగుచూస్తున్న 'డీఎస్సీ' తప్పిదాలు

మంచిర్యాల/హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో టీచర్ పోస్టుల భర్తీ పిల్లలాటను తలపిస్తున్నది. ప్రభుత్వ కొలువులు భర్తీ చేస్తున్నామన్న సోయి లేకుండా కొంతమంది అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. తప్పుల మీద త ప్పులు చేశారు. ఫలితంగా టీచర్ల నియామకాల్లో రోజుకో జిల్లాలో.. పూటకో వివాదం వెలుగుచూస్తున్నది. తాజాగా నిజామాబాద్ జిల్లాలో ఓ అభ్యర్థికి టీచర్ కొలువు ఇచ్చినట్టే ఇచ్చి నెల రోజుల తర్వాత ఉద్యోగం నుంచి తొలగించారు. 25 రోజులపాటు టీచ ర్‌గా విధులు నిర్వహించిన ఆయా టీచర్‌ను నెల తిరగకుండానే తొలగించడంతో ఇప్పుడు ఆమె పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఆదిలాబాద్ జిల్లాలోనూ ఓ అభ్యర్థికి మొదట ఉద్యోగమిచ్చి ఆ తర్వాత తొల గించారు. తాజాగా స్పోర్ట్స్ కోటాలో బోగస్ > 11వ పేజీలో

## మరో రైతు ఆత్మహత్య



దిగుబడులు రాక.. అప్పులు భారమై..

మెదక్ జిల్లాలో విషాదం

రామాయంపేట, నవంబర్ 15: దిగుబడులు లేక.. చేసిన అప్పులు తీర్చలేక ఓ రైతులు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన రైతు ముద్రగల్ల మల్లయ్య (48) తన చేపల చెరువులో చేపలు పెంచాడు. చేపలు సరిగ్గా ఎదగక లాభాలు రాలేదు. తనకున్న ఎకరం భూమిలో పంట దెబ్బతిన్నది. దాదాపు రూ.3 లక్షల వరకు అప్పు అయింది. దీంతో మనస్తాపానికి గురైన మల్లయ్య శుక్రవారం గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రామాయంపేట ఎస్సై బాలరాజు తెలిపారు.

## ధాన్యాన్ని ఎక్కడైనా అమ్ముకోవచ్చు

వచ్చే జనవరి నుంచి రేషన్ ద్వారా సన్నబియ్యం

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎక్కడైనా అమ్ముకోవచ్చని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టంచేశారు. ఈ మేరకు శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 7,411 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నట్టు వెల్లడించారు. ఇప్పటి వరకు 420 టన్నుల ధాన్యానికి రూ.622 కోట్లు చెల్లించినట్టు, రైతులకు అదనంగా 500 బోనస్ > 10వ పేజీలో

## కులసంఘాల మధ్య సర్వే చిచ్చు

కులగణన చేపట్టిన తీరుపై పలు సంఘాల ఆగ్రహం

సర్కార్ శాస్త్రీయంగా సర్వే చేపట్టాలని డిమాండ్

ఇప్పటికే న్యాయ పోరాటంలో బీసీ సంఘాలు

అందుకు భిన్నంగా మరికొన్ని సంఘాల ధోరణి

ప్రభుత్వ మెప్పు కోసం కొందరు నేతల హడావుడి

కులసంఘాల తీరుపై సామాజికవేత్తల అసహనం

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే వివిధ కులాల మధ్య చిచ్చుపెడుతున్నది. సర్వే నేపథ్యంలో కులసంఘాలు, ఆయా కులాల మేధావులు, సామాజికవేత్తలు రెండు వర్గాలుగా చీలిపోవడం చర్చనీయాంశంగా మారింది. కొందరు కుల సంఘాల నేతలు సర్వే చేపట్టినందుకు ప్రభుత్వాన్ని ప్రశంసిస్తుండగా, మరికొందరు లోపాలను ఎత్తిచూపుతూ సర్వే నిర్వహిస్తున్న తీరును తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించిన నాటి నుంచి కొన్ని బీసీ కుల సంఘాలు ఆ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నాయి. కొన్ని ప్రత్యక్షంగా, మరికొన్ని పరోక్షంగా కాంగ్రెస్‌కు మద్దతుగా ఎన్నికల్లో ప్రచారం చేశాయి. అయితే, అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకత్వాన్ని పట్టించుకోవడం లేదని, కులగణన మినహా ఇతర హామీల ఊసే ఎత్తడం లేదని పలు బీసీ కుల సంఘాలు అసహనం వ్యక్తంచేస్తున్నాయి. ఇంటింటి సర్వేలోనూ చిత్తశుద్ధి కనిపించడం లేదని మండిపడుతున్నాయి. సర్వేను శాస్త్రీయపద్ధతిలో నిర్వహించడం లేదని, నిపుణుల సలహాలు, సూచనలు స్వీకరించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. సర్వేలో అనేక అసంబద్ధమైన ప్రశ్నలను చేర్చి ప్రజలను > 5వ పేజీలో

